# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## పదిమంది వైద్యులకు షోకాజ్ నోటీసులు



**సిబ్బంది, వైద్యులు సమయపాలన పాటించాలి**

**కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**అనుమతి లేకుండా విధులకు గైర్హాజరవుతున్న సిబ్బంది ని కమిషనర్ కార్యాలయానికి సరెండర్**

**సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**



**సంగారెడ్డి, మార్చి 25 ( సిరి న్యూస్ )**

సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా సుమారు పదిమంది వైద్యులు క్యాజువల్ లీవులు ఎక్కువగా తీసుకున్నట్లు , రోజువారీ విధులకు గైర్హాజరయినట్లు కలెక్టర్ గుర్తించారు. వారికి షోకాజ్ నోటీసులు జరీ చేయాలని, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ అనుమతి లేకుండా ఎక్కువ రోజులుగా విధులకు హాజరు గాని వైద్యాధికారులను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ శాఖ కార్యాలయానికి సరెండర్ చేయాలని సూపరిండెంట్‌ను ఆదేశించారు. ఈసందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోనిఅన్ని వార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. సిబ్బంది ఉదయం 9:15 వరకు విధులకు హాజరుకావాలని, ప్రతి రోజు సిబ్బంది వైద్యుల హాజరును పరిశీలించాలని ఆసుపత్రి సూపరిండెంట్‌ను ఆదేశిం చారు. వైద్యులు,సిబ్బంది తమవిధులు,బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఆస్పత్రికి వచ్చేరోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు చేపటనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఆస్పత్రిలో రోగులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని సూచించారు. సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి లో రోగుల సహాయయకులకు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్)నిధులు ఉపయోగించి నిర్మించేప్రత్యేక వసతి భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు .ఆసుపత్రికి వచ్చే రోగులకు తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి చేపట్టాల్సిన మార్పుల పై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రోగులతో మాట్లాడారు. రోగులకు ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇన్ పేషెంట్ గా చేరిన వారికి అందిస్తున్న భోజనం, పాలు, బ్రెడ్ ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని సిబ్బందికి ఆదేశించారు . అనంతరం ఆసుపత్రిలోని ఫిజియోథెరపీ కేంద్రాన్ని, దంతవైద్య విభాగాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఫిజియోథెరపీ కేంద్రంలో అవసరమైన పరికరాల ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలుఅందించాలన్న ఉద్దేశంతోప్రతి ఉద్యోగి తనబాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ అనిల్ కుమార్ , వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు .

# హైదరాబాద్ న్యాయవాది ఇజ్రాయిల్‌పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

**సంగారెడ్డి, మార్చి 25 ( సిరి న్యూస్ )**

సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారంన్యాయవాదులు అందరూ విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాది ఇజ్రాయిల్ ని హత్య చేసిన దుండగుడిని వెంటనే శిక్షించాలని,ఆ దుండగులుతరఫున న్యాయవాదులు ఎవరు వాదించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో బార్ ఆసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంబరీష్, కార్యవర్గ సభ్యులు లలిత, వినోద్ ,సంగారెడ్డి బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు




# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**అందోల్, మార్చి 25 సిరి న్యూస్**



జోగిపేట తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను అందోల్ –జోగిపేట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ తిరుమల హరికృష్ణ గౌడ్ అందజేశారు.లబ్ధిదారులు6వవార్డుకు చెందినకుమ్మరి స్వరూపకి హరికృష్ణగౌడ్ కల్యాణ లక్ష్మి చెక్ అందజేశారు. మాజీ కౌన్సిలర్ రవి శేఖర్ రెడ్డి కుమ్మరి మంజులకి కల్యాణ లక్ష్మి చెక్ అందచేశారు. ఈ సందర్బంగా హరికృష్ణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మేలుచేసే కార్యక్రమాలు చేస్తుందన్నారు.

# ఆశా వర్కర్ల నిరసన

**హత్నూర, మార్చి 25 సిరి న్యూస్:**



ఆశా వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా పోలీసులు అక్రమ అరెస్టులు చేయడాన్ని ఖండిస్తూ నిరసనగా మంగళవారం నాడు హత్నూర మండల కార్యాలయం ముందు రోడ్డుపై నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చినహామీలు అమలు చేయాలని కోరుతూ పలుధపాల ఆందోళన చేసినా పరిష్కారం కాకపోవడంతో సోమవారం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తే పోలీసులను పెట్టి అక్రమ అరెస్టులు చేయించి సమస్యను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల పట్ల మొండి వైఖరి ప్రదర్శించడం భావ్యం కాదన్నారు. వెంటనే ప్రభుత్వంవారికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు డి.ప్రశాంతి ,లక్ష్మీ నరసమ్మ ,లావణ్య, ప్రసన్న రాణి భాషమ్మ,పోచమ్మ,సంగీత ,శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించేలా చర్యలు చేపట్టాలి : కలెక్టర్

**సిద్దిపేట, మార్చి 25 ( సిరి న్యూస్ )**

ఎల్ స్కీం లో ఫీజు జనరేట్ అయి, కట్టడానికి సిద్ధంగా ఉన్న వారి వివరాలను తెలుసుకొని సకాలంలో ఫీజు చెల్లించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్‌మను చౌదరి అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో ఎల్.ఆర్.ఎస్ డాక్యుమెంట్ అప్‌లోడ్, ఆన్ లైన్ డాటా ఎంట్రీ, ఎఫ్.టి.ఎల్. ప్రొహిబిటెడ్ ల్యాండ్ తదితర అంశాలపై ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్, అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ పనులు మార్చి నెలాఖరు లోగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ప్రొహిబిటెడ్ ల్యాండ్ వివరాలను ఎంపీడీఓ లు గ్రామాల వారీగా తహశీల్దార్ల నుంచి తెప్పించుకొని స్పష్టత కలిగి ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు పునఃపరిశీలించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు .గుత్తేదారు మధ్యలో ఆపేసిన పనులు ఆ ఇంటి యజమాని పూర్తి చేసుకోవడానికి ఆసక్తి చూపితే పూర్తి చేసుకునేలా చూడాలన్నారు. అత్యంత పేదరికంలో ఉన్న వారికి జిల్లా లేదా మండల సమాఖ్యలు లేదా స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు ఇప్పించి నిర్మాణాలను పూర్తి చేయించాలన్నారు. బేస్ మెంట్ వరకు పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లుల వివరాలు వెంటనే అప్లోడ్ చేయాలని, వాటికి చెల్లింపులు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో డీపీవో దేవకిదేవి, డీటీసీపీఓ వందనం, హౌజింగ్ పీడీ దామోదర్ రావు, తదితరులు పాల్గొన్నారు.